# శీర్షిక: తొలకరి



రాత్రి పది గంటలు కావస్తోంది. రీడింగు టేబిలు మీద పొడవాటి ఎయిర్ మెయిల్ కవర్‌నితీసి ఏకాగ్రతతో చదవసాగాడు అరవింద్ ఆచార్య. థాయి లాండ్ నుంచి ఒక స్నేహితుడు రాసిందది. అందులో తన మాన సికస్థితి రాస్తూ అరవింద్‌ని తిరుగు టపాలో ట్రీట్‌మెంట్ ఇవ్వవలసిం దిగా కోరుతూ వుంది. అరగంట సేపు చదివిన ఆ కాగితాన్ని మూసేసి ఎనాలిసిస్ పూర్తిచేసి అద్దాలు బిగించిన ఆ గదిలోంచి బైటకి చూస్తుంటే చీకట్లో పచ్చటి గార్డెన్—

ఆ తర్వాత ఓ పది నిమిషాలు మెడిటేషన్. ఆపై నిద్ర. ప్రతి పనీ టైమ్‌కి జరిగిపోవాలి. ప్రతి కదలిక, ప్రతి క్షణం చాలా విలువైనవి అతని దృష్టిలో. తన పద్దెనిమిది సంవత్సరాల నుంచి ఇప్పటి ముప్పైరెండు సంవత్సరాల వరకు ఎంతో శ్రద్ధతో కృషితో రూపొందించుకున్న అపూర్వమైన జీవితం. ఇంకా ఏ అమ్మాయి దగ్గిరకాలేదు. ఇదే విషయమ్మై ఎవరైనా కామెంట్ చేస్తే మనసారా నవ్వేసి 'నాకు రతీదేవి శాపముంది!' అంటాడు.

డబ్బున్నవాళ్ళు, వెళ్ళిపోయినవాళ్ళు, అందగత్తెలు, నింఫోమేనియాక్‌లు ఎంతోమంది ఎన్నో రకాలుగా అతన్ని కోరుతూ వచ్చారు. అందరూ అతడు పెట్టిన సైకలాజికల్ టెస్ట్‌లో ఫెయిలయి వెళ్ళిపోయారు. కోపం వచ్చి అతని పురుషత్వాన్ని కామెంట్ చేసి వెళ్ళిపోయిన వాళ్ళు వున్నారు. అన్నిటికీ ఓ చిరునవ్వు నవ్వి టై ముడి లూజ్ చేసుకునేవాడు.

సంవత్సరం క్రితం జరిగిన సంఘటనలివి: అమ్మాయిల రద్దీ తగ్గింది. అరవింద్ ఆచార్యకి ముందూ వెనుక ఎవరూ లేరు. ఒక పెంపుడు కుక్క, గేటుదగ్గర గూర్ఖా. ఆంధ్ర రాష్ట్రం నుంచి పేరు పొందిన గొప్ప సైక్రియాట్రిస్ట్. పొడవైన మనిషి, తెల్లటి రంగులో తన స్టేటస్‌కి తగ్గట్టుగా తనూ ఎంతో హుందాగా కనిపిస్తాడు.

పన్నెండు సంవత్సరాల నుంచి ఎటువంటి మార్పూ, విశేషమూ లేని అరవింద్ జీవితంలో ఆరోజు కూడా ప్రశాంతంగా గడిచిపోతూంది. అతను హాయిగా బెడ్‌మీద పడుకుని నిద్రపోతున్నాడు. బయట రాత్రి తాలూకు చీకటి. ఎన్నో జీవితాల్ని స్పృహ లేకుండాచేసే నిద్రపుచ్చే ఆ చీకటి రాత్రి పన్నెండు దాటితే సెప్టెంబరు పద్దెనిమితో తారీకు.

ఆ తారీకే అతని జీవితాన్ని పూర్తిగా మార్చెయ్యడానికి సంసిద్ధమవుతోంది. అతని జన్మరాశి, జాతకానికి అన్నిగ్రహాలు విశ్వాంతరాళంలో గుమిగూడి చర్చలు ప్రారంభించాయి. ఆక్టోపస్ మాదిరి అన్నివైపులా కవర్ చేస్తూ అవన్నీ అతనివైపు భూమ్మీదికి రావడం పన్నెండుదాటి తేదీ మారడం ఒకేసారి జరిగాయి.

తెల్లవారితే అదోగొప్ప ఫాంటసీ
ఫాంటసీ ఆఫ్ పాస్ట్!

అదేమీ తెలియని అంతటి సైక్రియాట్రిస్ట్ కలలు కనే చిన్నపిల్లాడిలా కళ్ళుమూసుకుని నిద్రపోతున్నాడు.

ఉషః కాలంతో పద్మాలు బిజీగా వున్నాయి. ఐదున్నరకే మెడిటేషను పూర్తిచేసుకుని రెడీ అయ్యేసరికి ఎనిమిదయింది. లైట్ బ్రేక్‌ఫాస్ట్ తర్వాత ఫ్రూట్ జ్యూస్. క్లినిక్‌కి తీసుకెళ్ళవలసిన ముఖ్యమైన కాగితాలు, ఫైళ్ళు తీసుకుని టై ముడి చెక్ చేసుకుని కారెక్కేసరికి తొమ్మిది.

వాక్స్ వేగన్ జర్మన్‌కారు నగరంలో పరుగెడుతుంటే కార్లో టేప్ ఆన్ చేశాడు. కేసెట్‌లోంచి సంభాషణ మొదలయింది. అది అరవింద్ ఆచార్య తన పేషెంట్లని ఎగ్జామ్ చేస్తున్నపుడు రికార్డు చేసినది. రేర్ కేసుల్ని, కష్టమైనవి అలా రికార్డుచేసి తీరిక సమయంలో ఒకటికి రెండు సార్లు విని సైకో ఎనలైజ్ చేసుకుంటాడు. ఆసక్తికరమైనవి, ఎంతో ముఖ్యమైన డైలాగ్స్‌ని భవిష్యత్తుకోసం దాచివుంచుతాడు. సైకోలింగ్విస్టిక్స్ అతనికి నమ్మకం లేదు!

అరగంటకల్లా తన కన్సల్టేషను రూంలో వున్నాడు. చాలా పెద్ద గది అది. దానిని చూస్తే విశాలమైన భావన కలుగుతుంది ఎవరికైనా. నేలమీద పచ్చటి కార్పెట్. దూరంగా గోడకి ఆస్ట్రిచ్ పెయింటింగు. గది కుడిచేతి చివరగా ఐవరీతో చేసిన పాట్‌లో బోన్‌సాయ్. తప్పించి మరే ఇతర అలంకరణలు ఆ గదిలో లేవు. స్వచ్ఛంగా తెల్లటిగోడలు ప్రశాంతం చూపిస్తూ గదంతా నిశ్శబ్దంగా వుంది.

టేబిల్‌మీదున్న పొడవాటి పింక్‌కలర్ కాగితాలు అతన్ని ఆకర్షించాయి. మూడు కాగితాలు వరుసగా నంబర్లు వేసి గుండ్రంగా తెలుగులో రాసివున్న ఉత్తరం. నీలిరంగు సిరా ఉపయోగించారు. అతనికేమీ అర్థం కాలేదు. ఎవరివా కాగితాలు? తన రూమ్‌లో వేస్ట్ బాస్కెట్ కూడా వుండదు. అంటే ఎంతో ముఖ్యమైనది, అవసరమైనవి తప్పించి మరేటువంటి కాగితం ఆ టేబిల్‌మీద చోటు చేసుకోవు. అసిస్టెంట్ చతుర్వేదిని పిలిచి అడిగాడు.

"రాత్రి తొమ్మిదింపావుకి నేను ఇంటికి బయలుదేరే సమయంలో ఒకమ్మాయి హడావిడిగా వచ్చి ఇచ్చింది. మీరు లేరంటే డిసప్పాయింటయి వెళ్ళిపోయింది".

"ఆమెని ఇదివర్లో చూశారా మీరు!" అరవింద్ ఆచార్య అడిగాడు.

"నో సర్. రాత్రి చూడడం ఫస్ట్ టైమ్. వచ్చింది ఇంపోర్టెడ్ కారు. పట్టుచీరలో పొడవుగా వుంది. వయసు నాదే. బాబ్ కట్ హెయిర్...

"మిస్ జయంతీ రాత్రి మీరు అంత త్వరగా వెళ్ళిపోడానికి కారణం ఏమిటి? ప్లస్ ఈ విషయమ్మై నాకు కనీసం ఫోన్‌చేసి చెప్పలేదు మీరు? ఎనీ స్పెషల్ ప్రోగ్రాం లాస్ట్‌నైట్?"

ఆమె కళ్ళల్లో భయం కనిపించింది. చాలా

నూటిగా అడుగుతాడు అరవింద్.

"అవును సర్.జోషి నిన్న సాయంత్రం ఫోన్ చేశాడు డేటింగ్ తీసుకుని...ఐయామ్ సారీ సర్"

నిద్రలేక బరువుగా వాలిన ఆమె కనురెప్పల్ని కాజువల్‌గా చూసి చెప్పాడు.

"మీరు ఈరోజుకి ఇంటికి వెళ్ళిపోండి. విశ్రాంతి తీసుకోవడం అవసరం. ఎవ్వరూ హాలిడే ముందు రోజు డేటింగ్ తీసుకోవాలి"

ఆమె నెమ్మదిగా లేచి వెళ్ళిపోయింది. పేపర్ వెయిట్ కిందున్న ఆ కాగితాన్ని చేతిలోకి తీసుకుని చదవడం ప్రారంభించాడు. అది ఉత్తరం! ఒక అమ్మాయి రాసింది.



# "ప్రిమిటివ్ లవ్"

### —రాధాకృష్ణ చంద్రాభట్ల

డియర్ అరవింద్,

"ముందు నీ మనో వ్యాపారాలన్నీ ప్రక్కనపెట్టేసి ఈ కాగితాలు చదవడం ప్రారంభించు. ఎందుకంటే ఆలోచనల్తోను, ఆదుర్దాలతోను నిండిన మనసు ఈ అమ్మాయిది. ప్రేమదీపిక నా పేరు. ఎక్కడో విన్నట్టుంది కదూ! నీ జ్ఞాపకశక్తిమీద అపారమైన నమ్మకం నాకు. ఎంతయినా ఇండియాలో పేరు పొందిన సైకియాట్రిస్ట్ కదా!"

టైముని ఫ్రీ చేసుకుని తనివి తీరా ఓసారి ఊపిరి పీల్చుకుని తిరిగి ప్రారంభించాడు.

ఎల్.కె.జి. నుంచి తొమ్మిదో క్లాసు వరకు నీతో చదివిన ఓ అమ్మాయి పదో తరగతిలో హఠాత్తుగా రిషీవాలీ స్కూలు నుంచి లారెన్స్ వెళ్ళిపోయింది. అప్పట్నుంచీ నేను నీకు దూరమవడం. బట్ మానసికంగా నువ్విప్పటికీ నాకు దగ్గరే. నన్ను స్కూలు మార్పేరని డాడీమీద ఇప్పటికీ కోపం.

అది నా పదిహేనో సంవత్సరం. నాకేసి ఏదో నెపంతో ఎక్కువగా చూసే నా అన్ని రకాల స్నేహితులు, వాళ్ళ తత్వం అర్థంకాక బుర్రకొట్టుకునేదాన్ని. ఆ వయసులో నాకొచ్చే కలల్ని, అన్ని సహజత్వాల్ని చూసి భయపడిపోయేదాన్ని. ప్రతిరోజూ గుడికి వెళ్ళడం, గుడిమెట్లని లెక్కించడం! అప్పట్లో భగవంతుడి సన్నిధిలో కృష్ణభక్తిలో చాలారోజులు గడిపాను నేను. మోనోథిజం ఆ రోజుల్లోనే నాలో పేరుకుపోయింది. అంటే పదిహేనోయేటే నేను మోనోథిస్టిక్‌గా మారాను. ఎక్కడో దూరంగా ఏ గుడి గోపురాన్ని చూసినా దగ్గిరకెళ్ళాలనిపించేది. ప్రదక్షిణాలు ఎలా చెయ్యాలో చిన్నతనంలో అమ్మ దగ్గరుండి నేర్పితే భక్తికి, ప్రార్థనకి మధ్యనుండే సారాంశాన్ని క్రమంగా నేనే అవగాహన చేసుకున్నాను.

స్కర్ట్ ఎక్కువగా వేసుకునే ఆ వయసులో అద్దం ముందు నిలబడి చూసుకుంటే ఎప్పుడూ నువ్వే గుర్తొచ్చేవాడివి. ఏ భావం లేని మొహం. అలజడి, ఆశ లేని కళ్ళు. ఐ జస్ట్ లవ్ దెమ్...

పదహారో సంవత్సరం ప్రవేశించింది. భావావేశంతో ఊపిరి సలిపేది కాదు అపుడు. ఎదుటి మనిషి ఎవరు? ఏమిటి? వాళ్ళ ప్రవర్తనా నియమావళి అన్నీ సందేహాలే. అన్నీ అనుమానాలే ఆ వయసులో ఫీలింగ్స్ నుంచి పుట్టే అబ్సెషన్స్‌ని నా స్నేహితురాళ్ళందరూ అనుభవించేవాళ్ళు కానీ నేనెందుకో వాటిని అనుమతించలేదు. జీన్స్, టికీనీలు వేసుకోవడం మానేశాను. అందరూ నన్ను ఎగతాళి చేశారు. ఫేషనేట్ అవ్వాలని నేనెప్పుడూ ప్రయత్నించలేదు.

శారీరక దృష్ట్యా పదహారోయేడు నాకు. విలువనిచ్చినా మెంటల్ డెవలప్‌మెంట్ వైపే ఎక్కువ మొగ్గాను నేను. అన్నీ నా సొంత గొడవలే. ప్రపంచంతో సొంతన లేదు. అప్పుడే టాగూర్ పుస్తకం 'ఛటీ ఓగాన్' చదివాను. రవీంద్రుడి పుస్తకాలు చదివినంతసేపు ఎక్కడో మనసుకి తృప్తి, ఉపశమనం. ఈ సొసైటీకి దూరంగా పోయి విశ్వబ్రహ్మ మైదానం మీద నా వయసంతా పరచి మనసుని ఒళ్ళంతా కప్పుకుని నీతో ఊసులాడుతున్నట్టు... అదో వైవేరియస్ ఫీలింగ్!

హైస్కూలు ఏనివర్సరీ ఫంక్షన్‌లో రాత్రి నిలువెత్తు క్రోటన్స్ ప్రక్కగా ఆ చిరుచీకట్లో గిటార్ వినిపిస్తానంటూ విసురుగా చెయ్యిపట్టుకుని లాక్కెళ్ళి ముద్దుపెట్టుకో

బోయాడు రాబర్ట్. చేతిలో వున్న కేడ్‌బరీ కేక్‌ని అతని మొహంమీద కసిగా చరిచి... కళ్ళలో నీళ్ళు గిర్రున తిరుగుతుండగా ఆరోజు రాత్రంతా కోపం, కసి మధ్య అన్యమనస్కంగా నిద్రపోయాను. కాని అదే రోజు రాత్రి నా కల్లోకి నువ్వొచ్చావు. కలల శాస్త్రానికి విరుద్ధంగా! అప్పటికే నేను రిషీవేలీ స్కూలు ఒదిలేసి రెండు సంవత్సరాలయింది. మరి అంత టైమ్ గేప్‌తో ఆ వయస్సులో అదీ రాబర్ట్ హంగామా చేసిన రాత్రే నువ్వు కల్లోకి రావడం... నిజంగా అనిరాలజీకి విరుద్ధం కదూ?

మరుసటి తెల్లవారే నాకో నిజమైన ఫ్రెండ్ దొరికినట్టు ఫ్రెష్ ఫీలింగ్! నేనెంతో ఎంజాయ్ చేశాను దాన్ని. నిమిష నిమిషాన్ని సంతోషంతో కొలిచాను. అదో గొప్ప మలుపు నా జీవితంలో. ఎందుకంటే దొంగతనంగా నా మనసు నీకిచ్చేశాను...!

అమ్మ నానుంచి వీడ్కోలు తీసుకునేసరికి నేను పదిహేడు–పద్దెనిమిది మధ్యలో వున్నాను. ఆ వయసు విషాదం ఏమిటంటే దూరమైన అమ్మ ఇంక తిరిగిరాదనే భావన. అది కలిగించిన బాధ. తల్లీ కూతురు మధ్య వుండే ఇంటిమసీ లింక్ తెగిపోవడంతో బాగా బెంగపడ్డాన్నేను. చదువు తగ్గిపోయింది. ఇంటర్మీడియెట్ స్టేజ్‌లో వున్న నాకు ఏదో ముఖ్యమైంది లోపించినట్టయింది. ఇదివరకే వున్న ఐసొలేషన్ పెరగడం ప్రారంభించింది. ఆ సేడిస్ట్ స్టేజ్ ఎలా తేరుకోవాలో నాకు తెలిసేది కాదు. డాడీ ఎస్.పి.గా ప్రభుత్వ సేవలకి అంకితమైపోయి నన్ను పట్టించుకోలేదు. నాకు నేను ఏదో చేసుకోవాలి. క్రమంగా చిత్రాలు గియ్యడం. నిన్ను మనసులో పదే పదే చూడడం, కృష్ణమూర్తి ఫిలాసఫీ చదవడం అలవాటు చేసుకున్నాను. ఆ వయసులో మామూలు మనిషయ్యేందుకు నేను చెప్తుంటే విన్నాననుకునే ప్రక్కన కూర్చుని "ఊ" కొట్టే నువ్వు తోడుగా కావాలనిపించింది...

అరవింద్, నువ్వు చాలా ఇంట్రోవర్ట్‌వి. నీకిదంతా చెప్పడం ఎలా? నిన్ను పొందడం ఎలా? చాలా తేలిగ్గా అడుగుతూన్నట్టుంది కదూ నీకు? అవునుమరి. నీ కబురొస్తే ఇక్కడి నా సర్వీసు ఎంత విలువైనదైనా వదిలేసి వచ్చి నీ ఒళ్ళో వాల్తాను. నా అడ్రసు ఈ ఉత్తరంలో ఉంది. ఫోను కూడా. నీ జాబుకోసం ఎదురు చూస్తాను. అది రాకపోయినా ప్రతి ఉదయపు తెర నుంచి దానికోసం ఎదురుచూస్తాను. చీకటి ఎంత కఠినంగా మారినా ప్రతి రాత్రి మౌనంలోనూ నీ ఫోన్ శబ్దానికై నిరీక్షిస్తాను.




"మేనేజరు గారు అంతగా కేకలేస్తున్నారు ఎందుకని?"
"ఆయనగారి సీటుని కాస్త పక్కకి జరిపాడట న్యూను"
"అయితే ఏం?"
"మరి కొత్త ప్లేస్‌లో నిద్ర బాగా పట్టొద్దూ..."
– పి.వి

అంతే.

– నీ ప్రేమదీపిక., ఐ.ఎ.ఎస్.

అరవింద్ ఆచార్య ఆ ఉత్తరం పూర్తయినా ఆగాడు. ఒక పదినిమిషాలుపాటు గడియారపు శబ్దం. ఫోన్ మోగింది. చాలా కేజువల్‌గా రిసీవ్ చేసుకున్నాడు. ఎవరిదో కేసు..

రోజూమాదిరే కొద్దిసేపు మెడిటేషన్ చేసి ఆ రాత్రి కూడా ప్రశాంతంగా నిద్రపోవడానికి కళ్ళు మూసుకుంటున్నాడు ఆచార్య. అంతలోనే ఎక్కడో శబ్దం. ఫోన్ మోగుతున్నట్టు అనుభూతి... తన బాల్య దశని ముడిపెట్టి ఎంతో కట్టుదిట్టంగా రాసిన ఆ ఉత్తరం ప్రభావం నెమ్మది నెమ్మదిగా తన మనసుమీద పడుతోంది!

"బుద్ధి గ్రహించడం చేయగలదు. సూత్రాలని ఏర్పరచగలదు. భవిష్యత్తుకై ప్రణాళికల్ని కూడా తయారుచేయగలదు. ప్రేమదీపిక విషయంలో తన మనసు ఏదో తెలీని సుస్థిరతని పొందుతోంది. అలాగే కళ్ళు మూసుకున్నా నిద్ర రావడంలేదు. ఆలోచనల్తో నిండిన ఏ హృదయానికైనా ఏకాగ్రత లోపిస్తుంది. అది లేనిచో మనసుకి స్థిరత్వం లేదు. ముందు ఆ మనసుకి స్థిరత్వం రావాలి. అప్పుడు భావానికి శ్రేష్ఠత ఏర్పడుతుంది!" తనకి తాను చేసుకునే ఆ ఇంట్రోస్పెక్షన్‌కి నవ్వొచ్చిందతనికి.

ఆమె రూపం తెలీదు. తనతో చదివినట్టు జ్ఞాపకాలు మాత్రం వున్నాయి. ఆమెతో గడిపిన క్షణాలు, సన్నివేశాలు పెద్దగా గుర్తులేవు. గ్రాఫాలజీ సహాయంతో ఆమె చేతిరాతని, సంతకాన్ని పరీక్షిస్తే అదెంతో ఎనలైటికల్‌గా, పాజిటివ్‌గా వుంది.

ఎన్నిరోజుల తర్వాత ఆచార్య మనస్సు అమ్మాయి గురించి ఆలోచిస్తూంది! మృదు మధుర కోమల హృదయమ్ములు ఈ ఆడవాళ్ళు. ప్రేమదీపికకి ఏమని సమాధానమివ్వాలి. తనిపుడు ఐఎఎస్ ఆఫీసరు. అంటే ఫిజికల్లీ హేండీకాప్డ్ కాదు. హోదా బట్టి పేదరికం లేదు. ఉత్తరాన్నిబట్టి ఆమెకెవ్వరూ లేరు. తనని అర్థం చేసుకునే తత్వం ఎక్కువ. అండోలసెంట్ ఎడ్మిరేషను నుంచి కాఫ్ లవ్. ఆపైన ప్రిమిటివ్ ప్రేమ. మానసికంగా ఎక్కువ ప్రేమించింది. తను ఒంటరి.

ఎందుకో అనవసరంగా ఆలోచిస్తున్నట్టనిపించింది అరవింద్‌కి.

పదకొండు కొట్టింది. ఫోన్ మోగింది. అవతల ప్రేమదీపికని అర్థమయింది. మహారాష్ట్ర నుంచి ఓ జిల్లా అధికారి ఆంధ్రాలో ఒకబ్బాయి కోసం రాత్రి పదకొండు గంటలకి చేసిన ఎస్.టి.డి. ఫోనది!

"గొర్రెబొమ్మలున్న టాల్‌స్టాయ్ కథల పుస్తకం ఇంత రాత్రిలోను చదువుతున్నావా?"

"ఊహు. మానసిక శాస్త్రానికి రిఫ్లెక్స్ ఏక్షన్‌కి వున్న సంబంధం గురించి ఆలోచిస్తున్నా"

"నా గురించేమీ ఆలోచించట్లేదా?" ఆమెలో నిరాశ.

"ఆలోచన లేదు. ఏదో చెప్పాలనుంది."

"ఏమిటది?"

ఆతృత.

"నీ ఉత్తరం బాగుంది. ఐ.ఎ.ఎస్. అయినందుకు కంగ్రాట్స్. నన్ను గుర్తుంచుకుని ఇంకా నన్నే కోరుకుంటున్నందుకు థాంక్స్..."

"ఏదో చెప్పాలన్నావ్?"

"ఏమీ లేదు. హనీమూన్‌కి రిషీవ్యాలీ వెళ్దామని..."

ఎగిరి గంతేసిందామె. ఫోన్ రిసీవర్ని దాదాపు ముద్దు పెట్టుకుంటూ చెప్పిందామె. "థాంక్యూ అరవింద్! థాంక్యూ వెరీమచ్. ఐ లవ్ యూ అండ్ ఆల్వేస్ విల్..."

అరవింద్ ఆచార్య చిన్నగా నవ్వుకున్నాడు తనలో తాను.

ఎంత మనిషినయినా ప్రేమ ఇట్టే పట్టేస్తుంది!